ఆంధ్రజ్యోతి
నిర్మల్
మంగళవారం 15 అక్టోబరు 2024 | 8

దుర్గాదేవి దీక్షను విరమించిన భక్తులు

దిలావర్‌పూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : దుర్గాదేవి శరన్నవ రాత్రిలో అమ్మవారి మాలధారణ చేసి తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్షపూజలు చేసిన భక్తులు సోమవారం శ్రీ కదిలి మాతాన్న పూర్ణేశ్వరి సన్నిధిలో మాల విరమణ చేశారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండకు చెందిన అమ్మవారి భక్తులు మాతాన్న పూర్ణేశ్వరిదేవికి పూజలు చేసి మాల విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు పంచాక్షరి, శంకర్ పంతులు పాల్గొన్నారు.


కదిలిలో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

ఘనంగా ప్రారంభమైన శారదాదేవి వేడుకలు


విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మహిళలు

భైంసా, అక్టోబరు 14 : (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గుజిరిగల్లిలో ఆర్యవైశ్య మండలి, గోపాల్‌కృష్ణ మందిర్‌లో బ్రహ్మణ్ సమాజ్ మహిళా మండలిల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ శారదదేవి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు సంఘాల ఆధ్వర్యంలో ఉదయం వేళలో శారదాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయా సంఘాల మహిళలు గేయాలు ఆలపిస్తూ శారద దేవి విగ్రహాలను శోభాయాత్రగా ప్రతిష్ఠాపన మండళ్ల వద్దకు తీసుకవచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టారు. ప్రారంభోత్సవ వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి.

డీఎస్సీ అభ్యర్థులకు నేడు కౌన్సెలింగ్

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల డీఎస్సీ ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు మంగళవారం జిల్లా కలెక్టర్ సముదాయంలో పాఠశాలల ఎంపికకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు డీఈవో రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్కూల్ అసిస్టెంట్లు, బాషా, వ్యాయామ ఉపాధ్యాయులు, మధ్యాహ్నం 1 గంటకు ఎస్‌జీటీలు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

లబ్ధిదారులకు ఎస్‌బీఐ రుణ వితరణ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ సోమవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో లబ్ధిదారులకు రుణ వితరణ చేశారు. ముద్ర, స్టాండప్ ఇండియా పథకాలలో భాగంగా 12 ఆటోలు, 3 కార్లను లబ్ధిదారులకు అంద జేశారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, పరిశ్రమల శాఖ జీఎం నర్సింహారెడ్డి, సంక్షేమ అధికారి రాజేశ్వర్‌గౌడ్, ఎంఎస్ఎంఈ చీఫ్ అశోక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పంట కొనుగోళ్లపై నజర్

- మూడు ప్రధాన పంటలకు సంబంధించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో ఇప్పటికే మొదలైన సోయా కొనుగోళ్లు
- నాలుగు చోట్ల సీసీఐ ద్వారా రెండు, మూడు రోజుల్లో పత్తి కొనుగోళ్లు
- ధాన్యం కొనుగోలు కోసం 269 కేంద్రాల ఏర్పాటు
- అన్నదాతను వెంటాడుతున్న అకాల వర్షాలు
- ఆందోళనలో రైతులు

నిర్మల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మూడు ప్రధానమైన పంటల కొనుగోలు ప్రక్రియపై అధికార యంత్రాంగం సీరియస్‌గా దృష్టి పెట్టింది. ఇప్పటికే సోయా పంట కొనుగోలు ప్రారంభించగా పత్తి, వరి పంటల కొనుగోళ్ల కోసం అవసరమైన మేరకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీసీఐ ద్వారా పత్తిపంటను, పౌర సరఫరాలశాఖ, ఐకేపీ ద్వారా ధాన్యం పంటను, మార్క్‌ఫెడ్ ద్వారా సోయాబిన్ పంటను కొనుగోలు చేయనున్నారు. ఈ నెల 16న పత్తి కొనుగోళ్లపై కలెక్టర్‌తో సమీక్ష సమావేశం జరిగిన అనంతరం దీనికి సంబంధించిన తేదీపై స్పష్టత రానుంది. అలాగే జిల్లావ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు 269 కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దొడ్డురకం, సన్నరకం ధాన్యానికి సంబంధించిన మద్దతు ధరను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇలా ఓ వైపు యంత్రాంగమంతా మూడు ప్రధాన పంట కొనుగోలుపై సీరియస్‌గా దృష్టి సారిస్తున్నప్పటికి ప్రకృతి మాత్రం రైతులను తీవ్రంగా బెంబెలెత్తిస్తోంది. ఉన్నట్లుండి ఏకధాటిగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు నిల్వ చేసిన పంటలన్నీ తడిసి ముద్దవుతున్నాయి. ఓ గంటలోనే విపరీతమైన వేడి వ్యాపించడం దానికి అనుగుణంగా భారీవర్షం కురియడం పరిపాటిగా మారింది. దీంతో రైతులు కల్లాల్లోనూ, ఇంటి వద్ద ఆరబెట్టిన పంట తడిసిపోవడంతో ఆ పంటల గ్రేడ్ మారే అవకాశం కూడా ఉందంటున్నారు. దీంతో రైతులకు తక్కువ ధర లభించవచ్చని చెబుతున్నారు.

మొదలైన సోయాబీన్ కొనుగోళ్లు

జిల్లాలో సారంగాపూర్, తానూర్, భైంసా, లక్ష్మణచాంద కేంద్రాల్లో సోయాబిన్ పంటలను కొనుగోలు చేస్తున్నారు. అలాగే కుంటాల, బాసర కేంద్రాల్లో కూడా సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నారు. జిల్లాలో మొత్తం 1.10లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంటను సాగు చేస్తుండగా దిగుబడి 8లక్షల క్వింటాళ్లుగా నిర్ధారించారు. కాగా మరో రెండు మూడు రోజుల్లో కుంటాల, బాసర మండల కేంద్రాల్లో కూడా సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారు లు కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం క్వింటాల్ సో యాబీన్‌కు రూ.4892లను కేటాయిస్తుండగా కేవలం 600 క్వింటాళ్ల పంటను మాత్రమే కొనుగోలు చేశారు.

జిల్లాలో 269 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో మొత్తం 269 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. 1.32 లక్షల ఎకరాల వరి పంటను సాగులక్ష్యంగా పెట్టుకోగా 1,46,800లక్షల క్వింటాళ్ల ధాన్యంను దిగుబడిగా నిర్ధారించారు. దీని కోసం 269 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి 2300గా ధర నిర్ధారించారు. మొత్తం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసి రవాణా జరిపేందు కోసం 37.72లక్షల గన్ని బ్యాగుల అవసరం ఏర్పడనుంది. కాగా ప్రస్తుతం జిల్లాలో 14లక్షల గన్నీబ్యాగులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

పత్తి కొనుగోళ్లపై రేపు సమీక్ష

ఈ సంవత్సరం నుంచి జరిపే పత్తి కొనుగోళ్లకు సంబంధించి బుధవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం అనంతరం కొనుగోళ్లకు సంబంధించిన స్పష్టమైన తేదీ వివరాలు వెల్లడికానున్నాయి. నవంబర్ మొదటివారంల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందంటున్నారు. జిల్లాలోని భైంసా, కుబీర్, సారంగాపూర్, నిర్మల్‌లలోని జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ద్వారా కొనుగోలు చేపట్టనున్నారు. ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్‌కు రూ. 7వేలు చెల్లిస్తుండగా ప్రభుత్వం దాని కన్నా రూ.51 అదనపు చెల్లింపులు చేయనుంది. కాగా ప్రభుత్వం పత్తి పంటలో తేమ 8 నుంచి 12 శాతంలోపు మాత్రమే ఉండాలంటూ అధికారులు నిబంధనలు విధిస్తున్నారు.

అకాల వర్షాలతో ఆందోళనలో అన్నదాతలు

ఇదిలా ఉండగా జిల్లా యంత్రాంగం ఓ వైపు మద్దతు ధరలతో పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమవుతుండగా ప్రకృతిమాత్రం అన్నదాతను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అనూహ్యంగా వర్షాలు కురుస్తుండడంతో ఆరబెట్టిన పంటలన్ని తడిసిముద్దవుతున్నాయి. దీని కారణంగా పంటల గ్రేడ్ మారే అవకాశం ఉందని, తక్కువ ధర పలకనుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నిరాటకంగా ఉక్కపోత, వేడి తీవ్రత పెరుగుతూనే ఉంటోంది. అంతలోనే ఉరుములు, మెరుపులతో వర్షం హోరెత్తుతోంది. గంట నుంచి రెండు గంటల వరకు ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో రైతులు ఏమి చేయలేక పంటను వర్షా ర్పితం చేయాల్సి వస్తోంది.

కొనుగోళ్లను ఆలస్యంగా ప్రారంభించింది

ప్రభుత్వం సోయా కొనుగోలును 15 రోజులు ఆలస్యంగా ప్రారంభించడంతో రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది. ఇక్కడి ప్రాంతంలో సోయా దిగుబడులు 15-20 రోజుల ముందే ఇంటికి వచ్చాయి. దీంతో చాలా మంది రైతులు ప్రైవేటు వ్యక్తులకు సోయా పంటను విక్రయించడంతో నష్టం జరిగింది. క్వింటాల్‌కు రూ.500 నుంచి రూ.800 వరకు రైతులు నష్టపోయారు. నేను ఐదు ఎకరాల్లో సోయాపంటను వేశాను. ఎకరానికి 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. నా దిగుబడులను ఇంకా విక్రయించలేదు. ఈ యేడు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదు. వాతావరణం అ నుకూలిస్తే ఎకరానికి పది క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో 20 రోజుల ముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లయితే రైతుకు మేలు జరిగేది. చాలా రైతులు ప్రైవే టు వ్యక్తులకు పంటలను అమ్ముకున్నారు.

- గట్టుపల్లి రాజశేఖర్, రైతు, చించాల

బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయండి

- తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే : మాజీ ఎమ్మెల్సీ


మాట్లాడుతున్న రాంచందర్‌రావు, పక్కన ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు శ్రేణులకు సూచించారు. సభ్యత్వ నమోదు కన్వీనర్ హోదాలో ఆయన నిర్మల్‌లో సోమవారం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సభ్యత్వ నమోదు గడువు ఈ నెల 15 నుంచి 24 వరకు పెంచారన్నారు. సభ్యత్వ నమోదులో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవ తరించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 20 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయిందన్నారు. అధిష్ఠానం విధించిన లక్ష్యం 50 లక్షలు త్వరలో పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీ వైపే ఉన్నారన్నారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. రాంచందర్‌రావు, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్‌లను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కే. అంజు కుమార్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, నాయకులు రాంనాథ్, సత్యనారాయణగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, మేడిసెమ్మె రాజు, సాగర్, ఒడిసెల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీఎన్జీవోల సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కే. రవి కుమార్, భీమా సురేందర్, జి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం పోరాడుతాం

- పీచరలో సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఏలేటి



లక్ష్మణచాంద, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడు తానని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీచర గ్రామంలో సోయాబీన్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ మద్దతు ధరతో మొట్టమొదటి సారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతీ క్వింటాల్‌కు సోయాబీన్ రూ. 4,898, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2,320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2,300 ప్రభుత్వం మద్దతు ధర చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం, ప్రయోజనాల కోసం బీజేపీ తరఫున పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. గోదాం ఆవరణలో పంట కల్లాల కోసం మండలానికి రూ. 2 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ జానకి, వ్యవసాయ అధికారి వసంత్ రావు, నాయకులు అడ్వాల రమేష్, ఎర్ర ముత్యంరెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి, తిప్పని రాజేశ్వర్, పడిగెల సురేష్, అయిండ్ల శ్రీధర్‌రెడ్డి, మెంగు అనిల్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

రైతులు కొనుగోలు కేంద్రాలను
సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పవార్ రాంరావు పటేల్

ముథోల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : రైతులు సోయా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని బోరిగాం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం లో సోయా విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ముథోల్ మండలంలో 15 వేల ఎకరాల్లో పంటను సాగుచేశారని తెలిపారు. మార్కెట్‌లో ధర లేకపోవడంతో ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. సోయా క్విం టాల్‌కు రూ. 4,892 మద్దతు ధర ఉందని, 12 శాతం తేమతో తమ పంటను తీసుకువచ్చి విక్రయించాలన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఎకరానికి కేవలం 6 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడంతో ఇబ్బందులు ఎదురవుతాయని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎకరానికి 10 క్వింటాళ్లు కొను గోలు చేసే విధంగా చూస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ గంగాచరణ్, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సాయిరాం, సీఈవో సాయిరెడ్డి, నాయకులు నర్సాగౌడ్, మోహన్ రెడ్డి, ముత్యం రెడ్డి, దత్తాద్రి, లక్ష్మణ్, కిష్టయ్య, తులసి బాయి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డాంగెపల్లిలో..

తానూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామరావుపాటిల్ అన్నారు. సోమవారం మండలంలోని డాంగెపల్లిలో సోయా కొనుగోలు కేంద్రాన్ని పూజలు చేసి ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ. 4892 మద్ధతు ధర అందిస్తున్నదని, రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌పటేల్, మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ గంగాచరణ్, వైస్ చైర్మన్ నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ అర్బన్, అక్టోబను 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇళ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారతగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటి కి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్, గోదాంకు
స్థలం కేటాయించాలని వినతి



ముథోల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ రైతులకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు, గోదాం సమస్యల శాశ్వత పరిష్కారానికి స్థలం కేటాయించాలని ముథోల్ రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీకాంత్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ సహకార సంఘానికి స్థలం కేటాయింపు ద్వారా గోదాం ఏర్పాటుకు మార్గం సుగమం అయి మేలు జరుగుతోందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అత్యధిక సోయా సాగు భూమి ముథోల్ తాలూకా కేంద్ర పరిసరాల్లో ఉన్నాయని తెలిపారు. అలాగే ముథోల్, తానూర్, బాసర, లోకేశ్వరం నాలుగు మండలాలకు భౌగోళికంగా ముథోల్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అఫ్రోజ్ ఖాన్, గ్రామ సంఘ అధ్యక్షులు గుంజాల నారాయణ, క్యాషియర్ సాయినాథ్ మేత్రి, గోపి, రాజేష్ జాదవ్, పోతన్న, శంకర్‌లు పాల్గొన్నారు.

బుద్ధుని బోధనలు అనుసరణీయం



భైంసా, అక్టోబరు 14 : ప్రపంచానికి శాంతి, అహింసాయుత మార్గాన్ని చూపిన బుద్ధుని బోధనలు అనుసరణీయమని బీఎస్ఐ ట్రస్టీ చైర్మన్, ధమ్మ గురువు చంద్ర బోధి పాటిల్ పేర్కొన్నారు. 68వ ధమ్మ చక్ర పరివర్తన్ దినోత్సవంలో భాగంగా సోమవారం భైంసాలో భారతీయ బౌద్ధ మహా సభ ఆధ్వర్యంలో జరిగిన ధమ్మ దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మానవళి మనుగడకు బుద్ధుని బోధనలు ఎంతో అవసరమన్నారు. బౌద్ధిజం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతోందన్నారు. ఆ తర్వాత పలు ప్రాంతాలవాసులు బౌద్ధ దీక్షను స్వీకరించారు. ఇందులో బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు పరంధాములు, ప్రధాన కార్యదర్శి శీలం ప్రభాకర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కొంతం మురళి, భుజంగరావ్ గాయక్వాడ్, ప్రతినిధి పాండురంగ్ జాదవ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తొలి ప్రయత్నంలోనే వైద్య విద్యలో సీటు


ప్రహర్షను సన్మానిస్తున్న కాలనీ వాసులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం ఆదర్శనగర్ వాసి ఎలక్ట్రికల్ ఇంజనీర్ గట్టడి శ్రీనివాస్ కుమార్తె ప్రహర్ష తొలి ప్రయత్నంలోనే ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. విశ్రాంత ఇంజనీర్ కామారపు జగదీశ్వర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఖానాపూర్ కళాశాలకు
పూర్వ విద్యార్థుల విరాళం


విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థుల బృందం

ఖానాపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆ కళాశాల పూర్వ విద్యార్థులు రూ. 50,923 విరాళంగా అందజేశారు. సోమవారం 1978-2023 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన అనంతరం మిగిలిన డబ్బులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అబ్దుల్ అమీద్‌కు అందజేసినట్లు ఆత్మీయ సమ్మేళనం కమిటీ కన్వీనర్ వాల్గోట్ కిషన్ తెలిపారు. తాము అందజేసిన నగదుతో విద్యార్థులకు విద్యాబోధనకు అవసరం ఉన్న సామాగ్రిని కొనుగోలు చేసేందుకు వినియోగించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించనందుకు డిగ్రీ కళాశాల నిరవధిక మూసివేత

బోథ్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం గత మూడు సంవత్సరాల కాలంగా రావాల్సిన పీజు బకాయిలు చెల్లించనందుకు నిరసనగా సోమవారం బోథ్‌లోని కళాశాల యాజమాన్యం.. నిరవధిక బంద్ చేస్తున్నట్లు పేర్కొంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసింది. తమకు కావాల్సిన ఫీజు బకాయిలను ప్రభుత్వం విడుదల చేసేంత వరకు కళాశాల నడిపేది లేదని ఫ్లెక్సీలో స్పష్టం చేసింది.



ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం ఆమె ప్రజావాణిలో వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై మాట్లాడారు.



దసరా వేడుకలు విజయవంతం

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో నిర్వహించిన దసరా వేడుకలు విజయవంతమైనట్లు సనాతన హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు ప్రమోద్ ఖత్రి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల అభీష్టం మేరకే వేడుకలు నిర్వహించామన్నారు. వేడుకల విజయవంతానికి సహకరించిన పోలీసు శాఖకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బోథ్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబీకులను స్థానిక శాసనసభ్యులు జాదవ్ అనిల్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మొదట పిప్పలదరి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి పెద్దమ్మ మృతి విషయం తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం కౌటా(బి) గ్రామంలో మృతి చెందిన ఇట్టేది రాజేశ్వర్‌రెడ్డి, మంగళి శంకర్, గంగుల వార్ శంకర్ కుటుంబాల వారిని పరామర్శించారు. ఆయన వెంట కౌటా(బి) గ్రామ నాయకులు డాక్టర్ స్వామి, మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్సింగ్, మాజీ జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి, బోథ్ మా జీ సర్పంచ్ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కన మట్టి నింపుతున్నారు

బోథ్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రం సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న గుంతను కొంత మంది వ్యక్తుల తమ చేల పక్కన మట్టితో నింపుతున్నారు.ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు అంటున్నారు. రోడ్డు పనులు చేపట్టిన సమయంలో అధికారులు ఎర్ర మట్టిని నింపి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్లను సిద్ధం చేశారు. ఆర్‌అండ్‌బీ రోడ్డును మట్టితో నింపుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంతో ఆంతర్యం ఏమిటని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాగా ఈ విషయమై ఆర్ అండ్‌బీ ఈఈని వివరణ కోరగా.. విషయం తమ దృష్టికి వచ్చిందని చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడ!?

● 10 ఏళ్ల నుంచి దర్శనం ఇస్తున్న శిలాఫలకం ● రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోయినా పట్టించుకోరా? ● ఇబ్బందుల్లో ప్రజలు



శిలాఫలకం వద్ద నాయకులు (ఫైల్)



గుంతలు పడిన రోడ్డు ఇలా..

నార్నూర్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):ఏజెన్సీ గిరిజన ప్రాంత ప్రజలను అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు నమ్మించి మోసం చేయడంలో ఏ మాత్రం తగ్గడం లేదు. ప్రభుత్వ పని తీరు పై అసహనం అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మండి పడుతున్నా గిరి జన ఆదివాసీ సంఘాలు మమ్ముల్ని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకి వాడుతున్న అధికార విఫలాలు పార్టీలు ఎన్నికల వస్తే ఎలాగైనా రాజ కీయ అధికారం కావాలి అంత మాత్రనప్రజలే దేవుల మీరే మాకు సర్వం అనే స్థాయికి అభ్య ర్థులు. ఎన్నికల గెలుపు అయిందా ఇక కన్నెత్తి చూడని ప్రజా ప్రతినిధులు. ఇక్కడ ఓటు తప్ప వేరే మాట ముచ్చట లేదు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోయినా పట్టించుకోరా. ఇక్కడి జనాలు వారి ఇబ్బందులు పడే బాధలు విద్య వైద్యం సంక్షేమం గురించి పట్టింపు అసలే లేదు. అధికార ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారు లు అమాయక గిరిజనుల పట్ల చేస్తున్న ద్రోహా న్ని కండిస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ గత అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యురాలు కోవ్వలక్ష్మి అప్పటి జిల్లా మాజీ మంత్రి జోగురామన్న కలిసి రూ.4కోట్ల రోడ్డును హస్నాపూర్ నుంచి ఎలాపూర్ బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసి దాదాపు పది సంవత్సరాలు అయింది. ఇప్పటి దాకాపనులు ప్రారంభించక కేవలం మంజూరు చేసిన శిలాఫలకం దర్శనం ఇస్తుంది తప్ప పనులు ఎక్కడ అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నార్నూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్కగోవింద్ సంఘం నాయకులతో కలిసి శిలాఫలకం దగ్గర నిలబడి సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వంని ప్రశ్నించాడు. ఓ పక్క మీ అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం అన్న ప్రభుత్వాలు రోడ్డు పరిస్థితి గుంతలు పడి కంకర బండలు బయట పడి ప్రయాణం చేయరాకుండా ప్రమాదకరంగా ఉన్న రోడ్డు పై తరుచు చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్న ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. అంటే మేము ఎంత దౌర్భాగ్య పరిస్థితి జీవిస్తున్నాం అనేది అర్థం కాని స్తితి మన గిరిజన ప్రజలది. రోడ్డు రవాణా శాఖ అధికారులు నిద్ర మబ్బులో ఉన్నారు. గతంలో కొన్ని రోడ్డు గుంతలు వలన ప్రాణాలు పోయినా సంఘటనలు కూడా ఉన్నాయి. ఏసీ రూం ఏసీ వాహనంలో ఉండే వారికి ఏమి తెలుసుకు మా బాధ విల్ల పని తీరు పై మండిపడ్డారు. ఇకనైనా సమస్య పరిష్కారం చేసిరోడ్డు వేయాలి లేదా పెద్ద ఎత్తున ఆదివాసులు నిరసన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. వారి వెంట మేస్రం హీరాలాల్ కినక ప్రభాత్, పూసం దేవ్‌రావు, సెడ్మకి వినోద్, రాము, గేడం తిరుపతి, విజయ ప్రకాష్ తదితరులున్నారు.

25 ఏళ్ల తర్వాత.. అపూర్వ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పాతికేళ్ల తర్వాత ఓపాఠశాల పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని గోపాల కృష్ణ విద్య మందిర్ పాఠశాలలో 1998-1999 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం సెంట్రల్ గార్డెన్‌లో నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంతో పాటు విదేశాల్లో స్థిరపడ్డ విద్యార్థులు దాదాపు 150 మంది రావడం తో సందడిగా మారింది. ముందుగా వారి గురువులను సన్మానించి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ మళ్లీ కలుద్దాం అంటూ సెల్ఫీలు ఫొటోలు తీసుకుంటూ రో జంతా సందడిగా గడిపారు. మళ్లీ ఇలాంటి రోజు రావాలని కోరుకుం టూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జ్ఞానేశ్వరచారి, రంజిష్, గీత, రమ, జ్యోతి, వాణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వేర్వేరు గ్రామాల్లో ఇద్దరి ఆత్మహత్యలు

● మతిస్థిమితం లేక ఒకరు ● కడుపునొప్పి భరించలేక మరొకరు

ఉట్నూర్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలోని వేరు వేరు గ్రామా లలో ఇద్దరు వ్యక్తులు వివిధ కారణాలతో బలవన్మరణాలకు పాల్ప డినట్లు ఉట్నూర్ ఎస్సై మనోహర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం..మండలంలోని పెద్ద గంగాపూర్‌కు చెందిన చిలుకల శ్రీనివాస్ (30) పురుగుల మందు తాగి చికిత్స పొందుతు మృతి చెందాడన్నారు. హనుమాడ్లు గంగవ్వలకు ముగ్గురు సంతానం. శ్రీనివాస వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొన్ని రోజుల నుంచి మతిస్థిమితం లేక ఉంటున్నాడని ఐదు రోజు కిందల పురుగుల మందు తాగాడని, ఆదిలాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఆదివారం రాత్రి మృతి చెందాడని, మృతునికి భార్య పద్మ ఇద్దరు సంతానం ఉన్నారన్నారు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మనోహర్ పేర్కొన్నారు. అదే విధంగా

కడుపు నొప్పి భరించలేక మరొకరు..

ఉట్నూర్ మండలం దుర్గాపూర్‌కు చెందిన తొడసం మంజులత (23) కడుపునొప్పి భరించ లేక పురుగుల మందు తాగి మృతి చెందిందన్నారు. ఆదివారం రాత్రి ఇంట్లో పురుగుల మందును తాగిన విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారని ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిందన్నారు. మృతురాలి తండ్రి జంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మనోహర్ తెలిపారు.

డీఎస్సీలో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 26మందికి ఉద్యోగాలు

మావల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : ఎస్సీ స్టడీ సర్కిల్‌లో చదువుకున్న అభ్యర్థుల్లో 26 మంది డీఎస్సీలో టీచర్ ఉద్యోగాలు సాధించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్ తెలిపారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ - 9, సెకండరీ గ్రేడ్ టీచర్స్ - 17 మంది ఉన్నారన్నారు. వారి విజయానికి సహాయ సహకారాలు అందజేసిన ఎస్సీ అభివృద్ధి అధికారి భగత్ సునీత కుమారి కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు ఎస్సీ స్టడీ సర్కిల్ అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు.

మున్నూరు కాపులు 'కంది'ని నమ్మే ప్రసక్తే లేదు

● ఎమ్మెల్యే పాయల శంకర్‌పై కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నాయకులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అమెరికా నుంచి వచ్చి ఆదిలాబాద్‌ని ఆగమాగం చేసి పోతామంటే మున్నూరు కాపు బిడ్డలు ఎవరు నమ్మే ప్రసక్తే లేదని బీజేపీ ఆదిలాబాద్ మండలాధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జోగురామన్న, మున్సిపల్ చైర్మన్‌పై లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు పుట్టుకొచ్చిందన్నారు. గతంలో పలు సమావేశాల్లో మున్నూరుకాపులను అవమాన పరిచారన్నారు. అమ్ముడు పోయే జాతి అని అవమానపరిచావని, ఈ విషయాన్ని ఎలా మర్చి పోతామన్నారు. హిందూ ఉత్సవ సమితికి ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ చైర్మన్‌ను ఆహ్వానించలేదని ఎమ్మెల్యే బురద జల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. సొంత మీడియా ఉన్నదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మున్నూరు కాపు బిడ్డలు ఎవరూ సహించరన్నారు. గతంలో సూర్పనక్క, జోగు రామన్న, పాయల్‌శంకర్ ఇద్దరూ ఒక్కటే అని జోగురామన్న భూకబ్జాదారు డని అనేక ఆరోపణలు చేశావని మర్చిపోయారా!? అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రఘుపతి, జోగు రవి, ఆకుల ప్రవీణ్, దయాకర్, కేశవ, సంతోష్, శివ, సాయి, మహేందర్ పాల్గొన్నారు.

● ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఆదిలాబాద్ మండలాధ్యక్షుడు

దసరా ఉత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి పిలువ లేదని ఆందోళన చెందుతూ కంది శ్రీనివాస్‌రెడ్డి అనవసరంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు అస్తక్ సుభాష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా ఉత్సవాల్లో అన్ని ఎమ్మెల్యే చేస్తున్నారని, దాదాగిరి చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయ కులు ధరంపాల్, గోవర్ధన్, మహేందర్, అశోక్, సునీతల్ పాల్గొన్నారు.

ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా

షార్ట్ ఫిలిం, ఫొటోగ్రఫీ పోటీలకు ఆహ్వానం



మాట్లాడుతున్న ఎస్పీ గౌస్ ఆలం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 14 : ఫ్లాగ్ డే వారోతవాల్లో భాగంగా షార్ట్‌ఫిలిం, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీగౌస్ ఆలం తెలి పారు. ప్రజలకు పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫొటోలు లేదా, మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ ఫిలిం వీడియోలను రూపొందించాలన్నారు. ఉత్తమ మొదటి మూడు ఫొటోలను, వీడియోలను జిల్లాస్థాయిలో బహుమతిని ప్రదానం చేస్తామన్నారు. ఆసక్తి గలవారు ఫొటోలను, వీడియోలను ఈనెల 23 లోపు ఆదిలాబాద్ డీపీఓ ఆఫీస్‌లో అందజేయాలని తెలిపారు.

ఫ్లాగ్ డే వారోత్సవాలను విజయవంతం చేయాలి

అమరులైన పోలీసుల జ్ఞాపకార్థం నిర్వహించే ఫ్లాగ్‌డే (పోలీసు అమరవీరుల దినోత్సవం) వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పిలుపునిచ్చారు. ఈనెల 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఫ్లాగ్ డే, 25న ఆదిలబాద్‌లో సైకిల్ ర్యాలీ, 26న పరేడ్ మైదానంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాలను ప్రజలు సైతం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

డిగ్రీ కళాశాల బంద్



కళాశాల బంద్ చేస్తున్న దృశ్యం

కుభీర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుభీర్‌లోని వివేకానంద, తపస్వి డిగ్రీ కళాశాలలను సోమవారం నిరవధికంగా బంద్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని, దీంతో ఆధ్యాపకుల, సిబ్బంది వేతనం, భవనాల అద్దె, నిర్వాహన భారంగా మారిందని, ప్రభుత్వం రియంబర్స్‌మెంట్ విడుదల చేసేంత వరకు రాష్ట్ర డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం అసోసియేషన్ పిలుపు మేరకు బంద్ నిర్వహించడం జరుగుతందని ప్రిన్సిపాల్‌లు రవి, సంధ్యారాణిలు తెలిపారు.

.. నిధులను వెంటనే విడుదల చేయాలి



ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని నినాదాలు

లోకేశ్వరం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకుంటే మంగళవారం నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధికంగా బంద్ చేయనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులపైనే ఆధారపడి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్న డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యం ఆర్థిక సమస్యలతో తీవ్రంగా కొట్టుమిట్టాడుతోందన్నారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించకపోవడంతో పాటు భవనాల అద్దె చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

ప్రతికూల వాతావరణంతో తగ్గిన సోయా దిగుబడి

బోథ్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోయా పంట కోతకు రావడంతో రైతులు పంటను ఇండ్లకు తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే సోయా పంటను కోసి నూరుపిడి యంత్రాల ద్వారా పంటను సిద్ధం చేస్తున్నారు. అయితే గతంలో ఎకరానికి 8 నుంచి పది క్వింటాళ్ల వరకు దిగుబడి రాగా ఈ ఏడాది ఆరు నుంచి 8 క్వింటాళ్ళు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. తీసుకువచ్చిన పంటను మార్కెట్ యార్డులో ఆరబెడుతున్నారు.

సోయా కొనుగోలుకేంద్రాల్లో ఎకరానికి 10 క్వింటాళ్ళ వరకు కొనుగోలు చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

● ఖానాపూర్‌లో అట్టహాసంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు



బతుకమ్మ బావి వద్ద ఉంచిన తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు

ఖానాపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం సహాపలు గ్రామాల్లో సోమవారం రాత్రి బతుకమ్మ నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ బావుల వద్ద తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా పాడిన బతుకమ్మ పాట లు ఆకట్టుకున్నాయి. చిన్నారులు, యువతులు ఆడిన దాండియా ఆటలు, చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. బతుకమ్మ నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని బతుకమ్మ ఘాట్‌ల వద్ద, మండల కేంద్రంలోని గోదావరి నది, సదర్మాట్ కాలువ వద్ద గల బతుకమ్మ ఘాట్‌ల వద్ద సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల పురాతన సాంప్రదాయాలను పాటిస్తూ చప్పట్లతో మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా మరికొన్ని చోట్ల డీజే పాటల అధునాతన పోకడ కనిపించింది.

కదిలిలో మైనంపల్లి హన్మంతరావు పూజలు



కదిలిలో పూజలు చేస్తున్న మైనంపల్లి హన్మంతరావు

దిలావర్‌పూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కదిలి పాప హరేశ్వర స్వామిని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దంప తులు సోమవారం దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. అనంతరం శ్రీ మాతాన్న పూర్ణేశ్వరి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హన్మంత రావు దంపతులను దేవస్థానం చైర్మన్ నార్వాడే వెంకట్ రావు, ఈవో భూమయ్యలు శాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

అతిథి గృహం నిర్మాణానికి కృషి

ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కదిలి పాపహరేశ్వర స్వామిని మొదటిసారి దర్శించుకోవడంతోనే తన్మయత్వానికి లోనయ్యానని, ఇక్కడి ప్రకృతి సౌందర్యం నన్ను ఎంతో ఆకట్టుకుందన్నారు. ఇంత ప్రసిద్ధి చెందిన కదిలిలో అతిథిగృహం లేకపోవడం నన్ను నిరాశ పరిచిందన్నారు. వెంటనే దేవాదాయశాఖ మంత్రి కొండసురేఖతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించగా సిగ్నల్ లేకపోవడంతో మాట్లాడలేక పోయారు. అయితే హైదరాబాద్ వెళ్లాక మంత్రిని కలిసి మాట్లాడుతానన్నారు. కదిలిలో అతిథిగృహం నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ సంభాజీరావు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తున్న బాలుడికి ఆవాసం



బాలల సంక్షేమ కమిటీకి అప్పగించిన చైల్డ్ లైన్ సిబ్బంది

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 14 : బిక్షాటన చేస్తున్న ఓ బాలుడిని గుర్తించి బాలల సంక్షేమ సమితి సిబ్బంది చేరదీసి అధికారులకు అప్పగించగా భైంసా వివేకానంద ఆవాసంలో ఆశ్రయం కల్పించాలని ఆదేశించారు. తల్లిదండ్రులకు దూరమైన బాలుడు వెల్మల కుమార్(8) లంగ్డాపూర్ గ్రామానికి చెందిన మేనమామతో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం సోన్ మండలంలోని బొప్పారం 1098 చైల్డ్‌లైన్ సిబ్బంది చేరదీసి బాలల సంక్షేమ సమితికి అప్పగించారు. వారు బాలుడికి ఆవాసం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అధ్యక్షుడు ఎండీ వహీద్, సభ్యులు శ్రీలత, సైమన్ సుందర్, అనిల్ కుమార్, సిబ్బంది దేవి, సగ్గం రాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



దిలావర్‌పూర్ డిగ్రీ కళాశాల ముందు నిరసన తెలుపుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

దిలావర్‌పూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలను ఆదుకోవాలని దిలావర్‌పూర్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణలోహిత్ ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్‌షిప్‌లను పెండింగ్‌కు వ్యతిరేకంగా సోమవారం కళాశాల ముందు నిరసన తెలిపారు. స్కాలర్‌షిప్‌లను పెండింగ్‌లో పెట్టడం వల్ల భవనాలకు అద్దె చెల్లించలేక, అధ్యాపకులకు వేతనాలు ఇవ్వలేక, తరగతులను సరిగ్గా నిర్వహించ లేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్

విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కార్యదర్శి దిగంబర్ విడుదల చేసిన ప్రకటనలో గత ఆరేళ్ల నుండి సుమారు 8 వేల కోట్లు బకాయి ఉన్నాయని తెలిపారు. ఉన్నత చదువులకు వెళ్లే పేద విద్యార్థులు అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే పరిస్థితి ఉందన్నారు. యాజమాన్యాలు అప్పులు తెచ్చి కళాశాలలు నడిపిస్తున్నామని చెబుతూ జీతాలు చెల్లించలేక కళాశాలలు బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. ప్రభుత్వ కళాశాలలో కంటే ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని వారే ఎక్కువగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'బకాయిలు విడుదల చేసే వరకు

బంద్ నిర్వహిస్తాం'

సారంగాపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : కళాశాలల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలను బంద్ నిర్వహిస్తామని కళాశాల యజమానులు పేర్కొన్నారు. సోమవారం మండలంలో గల ఏకలవ్య, పద్మావతి డిగ్రీ కళాశాలను బంద్ నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల అసోసియేషన్ పిలుపు మేరకు బంద్‌ను నిర్వహించి నిరవధిక సమ్మెను చేపట్టినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ కళాశాలల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.





● గతంలో పరిశోధన జరిపిన పత్తి రకం (ఫైల్)

మీకోసం





● సర్జికల్ కాటన్ పరిశోధన (ఫైల్)



● ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం కార్యాలయం

● రైతులకు అండగా ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం ● పెరుగుతున్న పంట దిగుబడులు
● సర్జికల్ కాటన్ ఉత్పత్తిలో అగ్రగామి ● జిల్లాకే తలమానికం ఈ పరిశోధన స్థానం

రైతన్న నేస్తం..
వ్యవసాయ పరిశోధనా కేంద్రం

ముథోల్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోంది ముథోల్ పరిశోధన క్షేత్రం. ఇక్కడ కొత్త వంగడాలను సృష్టిస్తూ పంట దిగుబడులను పెంచేందుకు కృషి చేస్తున్నారు. 1934 సంవత్సరంలో సుమా రు 46 ఎకరాల విస్తీర్ణంలో ప్లాంట్ బ్రీడింగ్ స్టేషన్‌గా స్థాపించి 1944 సంవత్సరంలో వ్యవసాయ పరిశోధన స్థానంగా ఏర్పాటుచేశారు. అప్పుడు నియోజకవర్గంలో ని ఎక్కువ ప్రాంతంలో దేశవాళీ పత్తిని సాగుచేసేవా రు. పత్తిపై కొత్త రకమైన వంగడాలను పరీక్షించడానికి ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేశారని ముథోల్ పరిశోధన స్థా నం శాస్త్ర వేత్త డా.విజయ్‌కుమార్ తెలిపారు. గతంలో వేరే పరిశోధన స్థానంలో రూపొందించిన వంగడాలను ఇక్కడికి తీసుకవచ్చి మన ప్రాంతంలో పరీక్షచేశారు. తర్వాత దేశవాళి పత్తిలో కొత్త రకాలను రూపొందించడానికి బ్రీడింగ్ మొదలు పెట్టారు. పరిశోధన స్థానం లో ప్రస్తుతం ఏరువాక కేంద్రంకు ఇద్దరు శాస్త్రవేత్తలు పరిశోధన కేంద్రంకు ఒక శాస్త్రవేత్త, ఏఈవోలు ఇద్దరు, ఫీల్డ్ సూపర్‌వైజర్‌లు ఇద్దరు, వాచ్‌మెన్ ఒకరు, అటెండర్ ఒకరు, జేపీసీటీ 3, టైంస్కేల్ లేబర్లు 3, కాంట్రాక్ట్ లేబర్లు 30మంది, ఏడబ్ల్యూఎం ముగ్గురున్నారు.

కనుగొన్న పత్తి వంగడాలు

1978లో సరస్వతి అనే దేశవాళి రకానికి చెందిన పత్తి రూపొందించి విడుదల చేశారు. కొన్ని సంవత్సరాలపాటు రైతులు ఇక్కడ సాగుచేశారు. 1944 సంవత్సరంలో గౌరాని అనే రకం దేశవాళి పత్తి రకాన్ని కనుగొన్నారు. 1970 సంవత్సరం తర్వాత 80 దశకంలో అమెరికన్ జాతి పత్తిహైబ్రీడ్ రకాలు (ఎస్ హెచ్‌హెచ్ 44) నూటి రకాలు (ఎల్ఆర్ఏ 5166) లాంటివి రావడంతో దేశవాళి పత్తి బదులు రైతులు అమెరికన్ జాతి పత్తి పంటను పండించడం మొదలు పెట్టారు. దీని వలన దేశవాళి పత్తి పంట కింద ఉన్న విస్తీర్ణం 1990 నాటికి తగ్గుతూవచ్చి 2000 సంవత్సరానికి పూర్తిగా తగ్గిపోయింది. 2002లో శాస్త్రవేత్తలు డా.లక్ష్మణ్, డా.ప్రదీప్‌లు, వీణ అనే దేశవాళి పత్తి రకాన్ని అభివృద్ధి చేశారు. అయితే దీన్ని ఎక్కువ మొత్తంలో పండించక పోవడం తో ఈ రకం ప్రాచుర్యం పొందలేదు. 2002 నుంచి ఇక్కడ అమెరికన్ జాతి పత్తిలో కూడా బ్రీడింగ్ మొద లు పెట్టాడం జరిగింది. దీనిలో కొత్త రకాన్ని రూపొందించడానికి పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఎండీఎల్ 2663, ఎండీఎల్ 2667, 2674 చిన్న పత్తి రకం వంగడాలు జాతీయ స్థాయిలో పరిశోధన జరుగుతుందని రిలీజు కాలేదని శాస్త్రవేత్త డా.విజయ్‌కుమార్ తెలిపారు.

సర్జికల్ కాటన్

దేశవాళి పత్తిపై సుమారు ఎనిమిది సంవత్సరాలు జరిగిన పరిశోధన ద్వారా సర్జికల్ కాటన్‌గా ఉపయోగ పడే పలు గణాలు కలిగిన పత్తి రకాన్ని అప్పటి శాస్త్రవేత్త డా.లక్ష్మణ్ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. దేశంలో కానీ విదేశల్లో కానీ సర్జికల్ రకం పత్తికి చాలా డిమాండ్ ఉంది.

వర్మీ కంపోస్ట్

నేటి ఆధునిక వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వాడకం తగ్గింది. అధిక మొత్తంలో సేంద్రియ ఎరువులను ఉత్పత్తి చేయాడాన్ని 2008లో ఇక్కడ పనిచేసిన ప్రధాన శాస్త్రవేత డా. లక్ష్మణ్ వర్మీ కంపోస్ట్ ఎరువును కనుగొన్నాడు. పత్తి కర్రను ఉపయోగించి వర్మీ కంపోస్ట్‌ను ప్రయోగాత్మకంగా దేశంలోనే విజయవ ంతంగా తయారు చేశారు. ఈవర్మీకంపోస్ట్ తయారీపై గతంలో చాలామంది రైతులకు శిక్షణ సైతం ఇచ్చారు.

సోయాబీన్, శనగ, నువ్వు

సోయాబీన్, శనగ, బ్రీడర్ విత్తన ఉత్పత్తి జరుగుతున్నాయని శాస్త్రవేత్త డా.విజయ్‌కుమార్ తెలిపారు. వాటిపై పూర్తి పరిశోధన జరిపి సంబంధిత సీడ్స్ అభివృద్ధి సంస్థకు పంపినట్లు తెలిపారు. అలాగే మినుము, నువ్వు, కందిపై కూడా విత్తనోత్పత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సోయాబీన్, శనగ పంటలపై పరిశోధన ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు.. పత్తి పంటలో గతంలో గులాబీపురుగు నివారణపై సోయా పంటల పై చీడపీడలను నివారించేందుకు ఇక్కడి శాస్త్ర వేత్త లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంటలను పరిశీలించి రైతుల కు తగు సలహా సూచనాలను ఇస్తున్నారు. నిర్మల్ జిల్లాలోనే అగ్రగామిగా ఈ పరిశోధన స్థానం నిలుస్తోం ది. అలాగే విద్యార్థులు ఈ క్షేత్రాన్ని సందర్శించి వివ రాలను తెలుసుకునేందుకు వస్తుంటారు.

2020లో ఏరువాక ఏర్పాటు

జిల్లాలోనే ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం లో 2020 జూన్‌లో ఏర్పాటు చేశారు. రైతులకు కొత్త వంగడాలను తెలియజేయడం, భూసార పరీక్షలు చేయడం అధిక సాంద్రత ప్రత్తి, వరిలో వెదజల్లె పద్ధ తి పంటల క్షేత్ర పర్యటన తదితర కార్యక్రమాలు చేప డుతూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.



కొత్త వంగడాలపైనే దృష్టి

● డా. విజయ్‌కుమార్, శాస్త్రవేత్త, ముథోల్



పరిశోధన క్షేత్రంలో కొత్త వంగడాలపైనే దృష్టి పెట్టాం. ప్రస్తుతం నువ్వు సోయా, శనగ పంటల విత్తనోత్పత్తిపై పరిశోధన చేస్తున్నాం. అలాగే రైతులకు సేంద్రియ ఎరువులపై కూడా మొగ్గుచూపేలా అవగా హన కల్పిస్తున్నాం. రైతులకు అందుబాటులో ఉంటూ సోయా, పత్తి, వరి పంటలపై సలహా సూచనలు తెలియజేస్తూ చీడపీడల నివారణకై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలపై వివరిస్తున్నాం. సందేహలున్నా రైతులు మాకు ఫోన్ ద్వారా కానీ, నేరుగా కానీ సంప్రదిస్తే వారికి తగు సూచనలు ఇస్తాం.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త (ఫైల్)

దాబాల్లో మద్యం సిట్టింగులు!

● మత్తు నిలయాలుగా దాబాలు ● రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వైనం ● దాబా సంస్కృతికి అలవాటు పడుతున్న యువత



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దాబా



ఆంధ్రజ్యోతి ఫోకస్



ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలోని హైవేపక్కనగల పలు దాబా హోటళ్లలో యథేచ్ఛగా మద్యం సిట్టింగులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం భోజన సదుపాయాలు మాత్రమే కల్పించాల్సిన దాబా హోటళ్లు య థేచ్ఛగా మద్యం సిట్టింగ్‌లు చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూలుగా తీసుకోవడంతో వాటి నిర్వహణ మూడు పెగ్గులు- ఆరు గ్లాసులుగా వర్థిలుతోంది.

విచ్చలవిడిగా పెరుగుతున్న దాబాలు

మద్యం ప్రోత్సహించడంతోనే దాబాల్లో శాఖాహారం, మాంసాహార భోజనాలకు విపరీతంగా డిమాండ్ పెరిగిపోతోంది. దాబాల్లో ఇలాంటి గిరాకీ కోసమే నిర్వాహకులు కావాలని సిట్టింగ్ ప్రోత్సహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఆదిలాబాద్ రూరల్ మండలంలో దాదాపు 10 దాబా హోటళ్లు ఉండగా, మావల మండలంలో రెండు, జైనథ్ మండలంలో మూడు, బేల మండలంలో మూడు దాబా హోటళ్లు ఉన్నాయి.

దాబాల్లో డావత్ సంస్కృతి..

ఆదిలాబాద్ నుంచి కొన్నిమండలాల మీదుగా ఉన్నా ప్రతీ దాబాలో సిట్టింగ్‌లు ప్రోత్సహిస్తున్నారు.
వాత్సవానికి దాబా
లు అనేవి రహదారుల పక్కన వాహనదారుల సౌకర్యం కోసం అల్పాహారం, భోజన వసతి మాత్రమే చేయాల్సి ఉంటుంది. అయితే దాబాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బార్‌ల మాదిరిగా సిట్టింగ్ ఉండడం తో వాహనదారులు, పరిస ర గ్రామాల యువత ధాబాల్లో దావత్ సంస్కృ తికి అలవాటు పడిపో యారు. హైవేల గుండా ప్రయాణించే భారీ, చిన్న వాహనదారులు దాబాల్లో మద్యం సేవించడంతో రోడ్డు ప్రమాదాలు సైతం ఏటేటా పెరిగిపోతున్నాయి. అలాగే మద్యం మత్తులో ఉన్న కస్టమ ర్లకు నాణ్యత లేని భోజనం ఇస్తూ సాధారణం కంటే మూడిం తల ధరలు వసూలు చేస్తున్నారు.

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

నిజానికి రోడ్డుప్రమాదాల్లో ఎక్కువగా హైవేలు, అంతరాష్ట్ర రోడ్ల పక్కన ఉండే దాబాల ప్రభావంతోనే జరుగు తున్నాయి. ప్రతీ దాబాల్లో వెం ట తెచ్చుకున్న మద్యానికి తాగేందుకు నిర్వాహకు లు అనుమతించడంతో అవి అనుమతుల్లోని బార్‌ల కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మద్యం ఎక్కువైనా వాహనదారులు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకోవడం లేదా అంగ వైకల్యం జరుగుతుంది.

అధికారుల నిర్లక్ష్యం

దాబా మద్యం సంస్కృతి నానాటికీ పెరిగిపోతోందని తెలిసినా కూడా ఎక్సైజ్ శాఖ సహా, పోలీస్ శాఖ అధికారులకు మామూలు అందుతు న్నట్లు తెలిసింది. దీంతో వారు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దాబాల విషయంలో శ్రద్ధ తీసుకుని కఠిన చర్యలు తీసుకుంటే సమాజానికి ప్రయోజనకారి అవుతుంది.

దాబాలపై ఉక్కుపాదం మోపాలి

● దర్శనాల మల్లేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి



ఏళ్లకేళ్లుగా దాబాలమూలంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నాయి. దాబాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం సిట్టింగులు ప్రోత్సహించడంతో యువకులు ఈ సంస్కృతికి అలవాటు పడుతున్నారు. ప్రతీ చిన్న సందర్భానికి కూడా గ్రామాల యువత దాబాల బాట పట్టడం బా ధాకరం. రోడ్ల పక్కనే ఉండే దాబాల వ్యవహారం గుర్తించి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయం. ఉన్నతా ధికారులు మేల్కొంటే బాగుంటుంది.

యువకులు బానిసలవుతున్నారు

● రాకేష్, యువకుడు, ఆదిలాబాద్



నేటి ఆధునిక యుగంలో యువకులు, విద్యార్థులు మద్యానికి బానిస అవడం చాలా బాధాకరం. యువత యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. మద్యం తాగడంతో ఆరోగ్యం పూర్తిగా నాశనం అవుతుందని గుర్తించాలి.

దాబాల్లో మద్యం విక్రయాలకు అనుమతి లేదు

● ఎక్సైజ్ సీఐ విజేందర్ రేండ్ల, ఆదిలాబాద్

దాబాల్లో మద్యం నిర్వహించడ ం చట్టరీత్యా నేరం. దీనికి ఎటువం టి అనుమతిలేదు. దీనిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఉక్కుపాదం మోపుతాం. వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.



సోయా కొనుగోళ్లతో గ్రేయిన్ మార్కెట్ యార్డు కళకళ



రాత్రి వేళల్లో కొనసాగుతున్న తూకం ప్రక్రియ



భైంసా, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): గత కొన్నినెలలుగా నామ మాత్రమైన కొనుగోళ్లు జరుగక బోసిపోయి ఉన్న భైంసా గ్రేయిన్ మార్కెట్ యార్డు వారం రోజులుగా సోయా కొనుగోళ్లతో కళకళలాడుతోంది. రైతులు సోయాను విక్రయించేందుకు అధిక దిగుబడులను యార్డుకు తరలిస్తుండంతో సందడి నెలకొంది. 5రోజులుగా ఉదయం 10గంటల సమయానికే యార్డు ఆవరణ మొత్తం విక్రయానికి తీసుకొచ్చి సోయాది గుబడులతో నిండిపోతోందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పకుండానే తెలిసిపోతోంది. ప్రస్తుతం డివిజన్ పరిధిలోని రై తాంగం రోజుకు 1400 వేల నుంచి 1600 వేల క్వింటాళ్ల వరకు సోయా దిగుబడులు విక్రయానికి స్థానిక గ్రేయిన్ మార్కెట్ యార్డుకు తీసుకవస్తున్నారు. ఈ నామ్ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా దిగుబడుల కొనుగోళ్ల ప్రక్రియ లోపాలకు తావులే కుండా కొనసాగుతోంది. మధ్యాహ్నం 3 ప్రాంతంలో బిడ్డింగ్ ప్ర కియ ముగింపు, ధరల ప్రక్రియ ఖరారు అనంతరం ప్రారంభమవుతున్న సోయా దిగుబడుల తూకం వేసే ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగుతోంది. సోమవారం స్థానిక మార్కెట్లో క్వింటా సోయా ధర కనిష్టంగా రూ. 2,222, గరిష్ట ధర రూ.4,232 లభ్యమవ్వగా రూ.4,566 మోడల్ ధరతో అధికంగా కొనుగోళ్లు జరిగాయి. మరోపక్షం రోజుల వరకు సోయా కొనుగోళ్ల జోరు కొనసాగనుందని మార్కెట్ వ్యాపారస్తులు పేర్కొంటున్నారు.

● వర్షంతో రైతన్నల ఉరుకులు, పరుగులు

సోమవారం సాయంత్రం వేళలో భైంసాలో అర్ధగంటపాటు భారీ వర్షం కురిసింది. ఇదే సమయంలో వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గ్రేయిన్ మార్కెట్ యార్డులో సోయా దిగుబడుల తూకాలు వేసే జోరుగా కొనసాగుతోంది. ఒక్కసారిగా వర్షం జోరుగా రావడంతో దిగుబడులు తడిసిపోకుండా చర్యలు చేపట్టేందుకు రైతన్నలు పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వాతవరణ పరిస్థితులను అంచనా వేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీసకాలంలో స్పందించి రైతన్నలకు టార్పలిన్ కవర్లను అం దించారు. దీంతో రైతన్నలు తమ దిగుబడులు తడిసిపోకుండా ఉండేందుకు వాటిపై అందించిన టార్పలిన్ కవర్లు కప్పి రక్షించే చర్యలు చేపట్టారు.

రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): 'గత పది ఏళ్లలో రైతులకు ఎలాంటి సహాయం అందలేదు. అప్పుడు ఎవరూ రోడ్డు ఎక్కలేదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఈ సమయంలో రైతులు ఆందోళన చేయడం సరైంది కాదు. ప్రభుత్వ ప్రతినిధిగా అందుబాటులో ఉంటున్న తన దృష్టికి తెస్తే రైతు సమస్యలు పరిష్కరిస్తా' ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ రైతులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని షాంపూర్ గ్రామంలో సోమవారం ఆదిలాబాద్-ఉట్నూర్ ప్రధాన రహదారిపై షాంపూర్, నాగాపూర్ ప్రాంతాలకు చెందిన కొంతమంది రైతులు తమకు పంట నష్ట పరిహారం రాలేదంటూ రాస్తారోకో చేశారు. ఇంద్రవెల్లి వైపు వెళ్తూ అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే నేరుగా రైతుల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. గత ప్రభుత్వం రైతుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని, రైతులందరికీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ2లక్షల వరకు పంట రుణమాఫీ చేసిందని, కొందరికి సాంకేతిక లోపాల వల్ల కాకపోయినప్పటికీ.. అందరికీ నష్టపరిహారం వస్తుందని అన్నారు. రాస్తారోకో వల్ల ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతాయని, అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

● ఏఈఓ నిలదీత

అంతకుముందు, షాంపూర్ రైతు వేదిక వద్ద గుమ్మికూడిన రైతులు తమకు నష్ట పరిహారం ఎందుకు రాలేదంటూ? షాంపూర్ క్లస్టర్ ఏఈవో రవీందర్‌ను నిలదీశారు. సుంగుగుడ వాగు, షాంపూర్ వాగు, నాగపూర్ వాగుల పరివాహక ప్రాంతాలలో ఉన్న వందలాది మంది రైతుల భూములకు నష్టం జరిగితే కేవలం పది మంది రైతులకు మాత్రమే నష్టపరిహారం మంజూరు అయిందని పేర్కొంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈఓ మాట్లాడుతూ రెండోసారి జాబితా తయారు చేస్తామని, నిబంధనల ప్రకారం 32నుంచి 40శాతం పంట నష్టం జరిగిన రైతుల పేర్లు మాత్రమే తీసుకోవడం జరిగిందన్నారు.

దసరాకు.. ఫుల్లు కిక్కు

● జిల్లాలో దసరా పండుగకు భారీగా మద్యం అమ్మకాలు
● ఒక్కరోజే ప్రభుత్వానికి రూ.6.30 కోట్ల ఆదాయం
● రెండు రోజుల పండుగతో మందుబాబులకు కిక్కే కిక్కు
● సిండికేటు వ్యాపారంతో అధిక ధరలకు మద్యం విక్రయాలు
● ఆదిలాబాద్ డిపో పరిధిలో 119 మద్యం షాపులు, 20 బార్లు



● అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన మద్యం బాటిళ్లు



● ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఎల్ డిపో

ఆదిలాబాద్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఈ యేడు దసరా పండుగను రెండు రోజుల పాటు నిర్వహించడంతో ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరింది. శని, ఆదివారాల్లో భారీగా మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. దసరా పండుగను దృష్టిలో పెట్టుకుని ముందుగానే శుక్రవారం వ్యాపారులు భారీగా మద్యాన్ని నిలువ చేసుకున్నారు. ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో పరిధిలో రూ.6.30 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆదిలాబాద్(ఐఎంఎల్) డిపో పరిధిలో ఉన్న నిర్మల్, ఆదిలాబాద్, భైంసా, ఉట్నూర్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఇచ్చోడ సర్కిళ్ల పరిధిలో 7875 లిక్కర్ కేసులు, 7536 బీర్ కేసులు విక్రయాలు జరుపగా.. రూ.6.30కోట్ల ఆదాయం వచ్చింది. సాధారణ రోజులతో పోల్చుకుంటే దసరా పండుగకు రెండు, మూడింతల అధిక ఆదాయం వచ్చిన ట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆదిలాబాద్ డిపో పరిధిలో మొత్తం 119 వైన్ షాపులు ఉండగా.. 20 బార్లు ఉన్నాయి. అలాగే అనధికారికంగా వేల సంఖ్యలో బెల్ట్ షాపులు, దాబా హోటళ్లలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరిగాయి. అయితే పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అంతటా మద్యం అమ్మకాల జోరు కనిపించింది. రెండు రోజుల్లోనే వైన్‌షాప్, బార్లలో మద్యం నిలువలు ఖాళీ కావడంతో సోమవారం సుమారుగా రూ.8కోట్ల వరకు మద్యం విక్రయాలు జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పెరిగిన లిక్కర్ సేల్స్

దసరా పండుగకు మందుబాబులు లిక్కర్ వైపే మొగ్గుచూపినట్లు తెలుస్తుంది. చిల్డ్ బీర్ కంటే లిక్కర్ వైపే ఎక్కువగా మొగ్గుచూపారు. దీంతో 7,875 లిక్కర్ కేసు లు అమ్ముడు పోగా.. రూ.5కోట్ల 2లక్షల ఆదాయం వచ్చింది. అలాగే 7,536 బీర్ కేసుల సేల్స్‌తో రూ.కోటీ 20 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. వర్షాకాలం ముగిసి శీతకాలం ప్రారంభం కావడంతో మందుబాబులు ఎక్కువగా లిక్కర్ వైపే మొగ్గుచూపారు. చీప్ లిక్కర్‌తో పాటు హై లిక్కర్ ఎక్కువగానే అమ్మకాలు జరిగాయి. దసరా పండుగకు ఒకరోజు ముందు శుక్రవారం ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో నుంచి ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాలకు మద్యాన్ని సరఫరా చేయగా రూ.6 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు తెలుస్తుంది. దసరా పండుగకు ముందే ఎక్సైజ్ శాఖ అధికారులకు టార్గెట్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. దాని ప్రకారమే అధికారులు మద్యం సేల్స్ పెంచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. వ్యాపారుల వెంట పడి మరి మద్యాన్ని అంటగట్టినట్లు తెలుస్తుంది.

రెండు రోజుల సెలవులు

ఈసారి దసరా పండుగకు రెండు రోజుల పాటు సెలవులు రావడంతో మందుబాబులు మద్యం మత్తులో మునిగిపోయారు. శనివారం దసరా పండుగ మరుసటి రోజే ఆదివారం సెలవు దినం కావడంతో రెండు రోజుల పాటు పండుగను జరుపుకున్నారు. సంప్రదాయం ప్రకారం దసరా రోజే ప్రత్యేకంగా షమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు విందు, మందుతో తెగ ఎంజాయ్ చేశారు. పట్టణ వాసులంతా దసరా పండుగకు పల్లెబాట పట్టారు. ఎక్కువగా ఫాంహౌజ్‌లలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి దసరా పండుగ సంబరాలను జరుపుకున్నారు. కొందరు సుదూర ప్రాంతాలకు వెళ్లే వారంతా శుక్రవారమే ఇంటికి ప్రయాణమయ్యారు. తిరిగి సోమవారం సాయంత్రం వరకు ఇంటికి చేరుకున్నారు. దసరా పండుగ సందడి తో సోమవారం ప్రభుత్వ కార్యాలయా ల్లో అధికారుల సందడి కనిపించ లేదు. దీంతో అంతంత మాత్రంగానే కార్యకలాపాలు కొనసాగాయి.

విచ్చలవిడిగా అమ్మకాలు

దసరా పండుగ సందర్భంగా రెండు రోజుల పాటు జిల్లాలో జోరుగా మద్యం విక్రయాలు జరిగాయి. సిండికేటు వ్యాపారంతో కొందరు అధిక ధరలకు విక్రయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో క్వాటర్‌పై రూ.10 నుంచి రూ.20, బీరు బాటిల్‌పై రూ.15 వరకు ధరను పెంచి మరీ అడ్డగోలుగా అమ్మేసుకున్నారు. ముఖ్యంగా బెల్ట్‌షాపుల్లో కృత్రిమ కొరతను సృష్టించి మరి మద్యం విక్రయాలు జరిపినట్లు తెలిసింది. శని, ఆదివారాలు రెండు రోజుల పాటు సెలవు దినాలు కావడంతో అధికారుల పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగానే కనిపించింది. దీంతో అడ్డగోలుగా మద్యం విక్రయాలు జరిపిన వ్యాపారులు అందినకాడికి దండుకున్నారు. తమ అధీనంలో నడిపే బెల్ట్‌షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తూ అమ్మేసుకున్నారు. మొత్తానికి దసరా పండుగ లిక్కర్ వ్యాపారులకు కాసులు కురిపించిందని చెప్పవచ్చు. మద్యం మత్తుతో చిన్నపాటి ఘర్షణలు, వివాదాలకు దారి తీసింది. పలు కేసులు పోలీసు స్టేషన్‌ల వరకు వెళ్లాయి.

దళారులను నమ్మి మోసపోవద్దు

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్



సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా చిక్కుడు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంటలను విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు పండించిన సోయా చిక్కుడు కొనుగోలు కేంద్రానికి తెచ్చి విక్రయించి క్వింటాల్‌కు రూ.4,892 ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మండల రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ ఆర్.సుజాత, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతిపటేల్, సొసైటీ సీఈవో ధర్మసింగ్, మండల వ్యవసాయ అధికారి రాథోడ్‌గణేష్, మార్కెట్ కమిటీ ఈవో దేవన్న, డిప్యూటీ సీఈవో తుమ్మల సునీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, మాజీ సర్పంచ్ కోరెంగ సుంకట్ రావు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలకు సత్వర పరిష్కారం : పీఓ



ఉట్నూర్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా

ఉట్నూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరిత గతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయ చాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. ఉట్నూర్ మండలం బోయవాడకి చెందిన అనసూయ తనకి ఉద్యోగం కల్పించాలని, గాదిగూడ మండలం దర్శగూడ గ్రామానికి చెందిన గ్రామస్థులు తమ గ్రామానికి పాఠశాల భవనం, వ్యవసాయ మోటార్ మంజూరు చేయించాలని, ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన అర్చన తనకు కంప్యూటర్ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. పింఛన్లు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తగా నియామకమైన ఎస్‌జీటీ అభ్యర్థులను ప్రశంసించారు.

గంగమ్మ ఒడికి గౌరమ్మ..



తలమడుగులో బతుకమ్మ వేడుకలకు తరలొచ్చిన మహిళలు



బతుకమ్మల నిమజ్జనం



బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు



తలమడుగు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలో మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగను సోమవారం తలమడుగు మండలంలో ఘనంగా నిర్వహించారు. గత 15 రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను ఆట, పాటలతో ఆడించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి గంగమ్మ ఒడికి గౌరమ్మను సాగనంపారు. మండలంలోని బరంపూర్, సుంకిడి, కుచలాపూర్, తలమడుగు తదితర గ్రామాల్లో బతుకమ్మ పండుగను మహిళలు కన్నుల పండువగా నిర్వహించారు. తమ పసుపు, కుంకుమలు చల్లంగా ఉండాలని బతుకమ్మను వేడుకున్నారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఆయా గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు పంచాయతీ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక వాగు నుంచి వచ్చిన మహిళలు అసలు హన్మాన్ ఆలయం వద్ద ఆడి పాడి వేడుకలను సంబురంగా నిర్వహించారు. దీంతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది.

స్టేషన్‌లోనే పోలీసుల మందు.. విందు

సిరికొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి):సిరికొండ మండలంలో పోలీస్ కానిస్టేబుళ్లు రెచ్చిపోయారు. మద్యం తాగి అలజడి సృష్టిస్తున్న వారిని అడ్డుకోవాల్సిన రక్షకభటులే ఏకంగా విధినిర్వహణలో మద్యం సేవించి ఆదివారం హంగామా సృష్టించారు. పోలీస్ స్టేషన్ గదిలోనే మద్యం తాగిన ఇద్దరు కానిస్టేబుళ్లు, ఓ హోంగార్డ్ ఒకరిపై మరొకరు పిడిగుద్దులతో, మందుసీసాలు పగలగొడుతూ పోలీస్‌స్టేషన్ బయటకు వచ్చి పెద్ద గొడవ చేశారు. దీంతో ప్రజలు ఒకింత భయాందోళనకు గురయ్యారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే మందు, విందులతో హంగామా చేస్తున్నారని మండలవాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల సిరికొండ ఎస్సైకి ప్రమోషన్ రావడంతో వెళ్లిపోవడం తో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్, హోంగార్డును చిత్ర హింసలకు గురిచేస్తూ, తన సొంత పనులకు వాడుకుంటున్నాడని కన్నీటి పర్యంతమయ్యాడు. తాను చెప్పిన పనులు చేయని పక్షంలో తనకు సెలవులు మంజూరు చేయబోనని.. తాగడానికి మద్యం, తినడానికి మాంసం తీసుకువస్తేనే తనని విధుల్లోకి తీసుకుంటానంటూ బెదిరింపులకు గురిచేస్తున్నాడని కాలనీవాసులతో తన ఆవేదనను వెలిబుచ్చాడు. ఇందులో భాగంగానే ఆదివారం తనను(హోంగార్డు) హెడ్ కానిస్టేబుల్ మందుతో విందు ఏర్పాటు చేయాలని, ఈ విందులో తాను కూడా పాల్గొనాలని అనడంతో.. తాను ఆ విందులో పాల్గొనకపోవడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు తనపై దాడికి పాల్పడి, తనను గాయపర్చారని ఆయన వాపోయాడు. ఇదే విషయమై సోమవారం సీఐ భీమేష్ సిరికొండ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేపట్టారు. హోంగార్డు రాజశేఖర్‌కు శనివారం సెలవు మంజూరు చేయకపోవడంతో.. ఏఎస్సై రమేష్‌పై కక్ష పెంచుకొని రమేష్‌తో పాటు కానిస్టేబుల్ నాగేశ్వర్‌పై దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదు అందిందన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



సిరికొండ పోలీసు స్టేషన్ ఇదే..

ఎస్పీని కలిసిన సమితి సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా పోలీస్‌కార్యాలయంలో ఎస్పీ గౌస్ ఆలంను సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. డైట్ మైదానంలో సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాలను విజయవంతంగా పూర్తి అవడానికి సహకరించినందుకు జిల్లా ఎస్పీకి మెమోంటోను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహదేవ్, కోశాధికారి సూర్యకాంత్, సంతోష్ ఉన్నారు.



ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్

ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతగానో ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్‌అనిల్ అన్నారు. సోమవారం మండలంలోని గ్రామంలో ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, వృత్తికి గౌరవం ఉందని, వారే సమాజంలో కాంతి రేఖ వంటి వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి పాల్గొన్నారు.

బోథ్ తహసీల్దార్‌పై ఫిర్యాదు

బోథ్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బోథ్ తహసీల్దార్ తన పట్ల దురుసుగా ప్రవర్తించాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో బోథ్‌కు చెందిన యువకుడు అల్లాడి సాయికుమార్ ఫిర్యాదు చేశాడు. తాను ఈనెల 11న క్రిమిలేయర్ సర్టిఫికెట్ నిమిత్తం తహసీల్దార్‌ను కలవడం జరిగిందని, ఆ సమయంలో తహసీల్దార్ తీవ్ర పదజాలంతో దూషించడంతో పాటు బయటకు పంపించాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.